కాంగ్రెస్ పాలన రాష్ట్రానికి పాపంలా మారింది



4లో..



www.bhadradrinews.com

# భద్రాద్రి న్యూస్

తెలుగు దినపత్రిక

Bhadradrinews Telugu Daily

హైదరాబాద్, సంపుటి : 4 సంచిక: 213, గురువారం 3-9-2026 ఎడిటర్ : చెంగపొంగు సైదులు పేజీలు : 6 వెల : 5

Published from Khammam,Circulated by Hyderabad, Karimnagar, adilabad, Nizamabad, Warangal, Nalgonda, Mahabubnagar, Khammam



కాంగ్రెస్ పాలనపై మండిపడ్డ బిఆర్ఎస్ పార్టీ



3వ పేజీల్లో




తెలంగాణ విమానాశ్రయాలను

## త్వరగా పూర్తి చేయండి

### కేంద్రమంత్రి రామ్మోహన్‌తో సీఎం రేవంత్ భేటీ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2:**

తెలంగాణలో ఆదిలాబాద్, మామూనురు (వరంగల్) విమానాశ్రయాల పనులు వేగవంతం చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుతో తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఢిల్లీలోని పౌర విమానయాన శాఖ కార్యాలయం రాజీవ్ గాంధీ భవన్‌లో బుధవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. మామూనురు విమానాశ్రయానికి అవసరమైన భూ సేకరణను పూర్తి చేసి ఇచ్చామని కేంద్రమంత్రికి సీఎం రేవంత్ తెలిపారు. ఆదిలాబాద్ విమానాశ్రయంలో కార్గో, ప్యాసింజర్ టెర్మినల్, ఎంఆర్‌వో (మెయింటెనెన్స్, రిపేర్స్, ఓవర్‌హాలింగ్) వసతులు ఏర్పాటు చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు.ఆదిలాబాద్‌లో రన్ వే ఫైలైజ్‌కు సంబంధించి రక్షణ, పౌర విమానయన శాఖల సంయుక్త సమావేశం ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. మామునూరు ఎయిర్‌పోర్ట్ టెండర్లను రెండు వారాల్లో పిలిచి డిసెంబర్ నాటికి ఖరారు చేస్తామని కేంద్రమంత్రి రామ్మోహన్ వెల్లడించారు. ఆ పనులకు అదే నెలలో శంకుస్థాపన చేస్తామని రామ్మోహన్ తెలిపారు. తెలంగాణలో ఛాపర్ల ద్వారా హెలీ టూరిజం అభివృద్ధికి కృషి చేయాలని కేంద్రమంత్రి రామ్మోహన్‌కు.. సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. టెలీ టూరిజంతో తెలంగాణలో పర్యాటక రంగం మరింత అభివృద్ధికి అవకాశం ఉంటుందని సీఎం తెలిపారు. హుస్సేన్ సాగర్‌లో సీ ప్లేన్ ల్యాండింగ్‌కు సంబంధించిన నివేదికను రెండు వారాల్లో రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తామని పౌర విమానయాన శాఖ అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీలు సురేశ్ షెట్కార్, ఎం.అనిల్ కుమార్ యాదవ్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రొటోకాల్) హర్కర వేణుగోపాల్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సీఎం సెక్రటరీ మాణిక్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.



## హైదరాబాద్‌లో డిఫెన్స్ ఎక్స్పో-2026

### రాజ్నాథ్ సింగ్‌ను ఆహ్వానించిన సీఎం రేవంత్ రెడ్డి

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2 :**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్--2026కు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. డిసెంబర్ 7 నుంచి 9వ తేదీ వరకు భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న ఈ సదస్సులో భాగంగా డిఫెన్స్ ఎక్స్‌పో--2026ను ఏర్పాటు చేస్తున్నామని, దానిని కేంద్ర మంత్రి ప్రారంభించాలని సీఎం కోరారు. ఢిల్లీలో పలువురు ఎంపీలతో కలిసి రాజ్‌నాథ్ సింగ్‌తో సమావేశమైన సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. డిఫెన్స్ ఎక్స్‌పోలో ఏరోస్పేస్, రక్షణ, అంతరిక్ష రంగాలపై ప్రత్యేక సదస్సులతో పాటు ప్రతిష్టాత్మక ఎయిర్‌షో, పారిశ్రామిక ప్రదర్శన, అత్యాధునిక రక్షణ వ్యవస్థల ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా రక్షణ రంగ పరిశ్రమలు, స్టార్టప్‌లు, యువ శాస్త్రవేత్తలు పాల్గొనే ఈ కార్యక్రమానికి కేంద్ర రక్షణ శాఖ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఎయిర్‌షోకు అవసరమైన అనుమతులు మంజూరు చేయడంతో పాటు భారత వైమానిక దళానికి చెందిన విమానాలు, సూర్యకిరణ్, సారంగ్ ఏరోబాటిక్ బృందాలు పాల్గొనేలా సహకరించాలని కోరారు. అలాగే సైన్యం, నౌకాదళం, వైమానిక దళాలకు చెందిన అత్యాధునిక రక్షణ వ్యవస్థలు, డీఆర్‌డీవో, హెచ్‌ఏఎల్, బీఈఎల్, బీడీఎల్ తదితర సంస్థల స్వదేశీ రక్షణ సాంకేతికతను ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విదేశీ రక్షణ ప్రతినిధులు, అంతర్జాతీయ రక్షణ సంస్థల ప్రతినిధులతో సమావేశాలకు కూడా కేంద్రం సహకరించాలని కోరారు. మరోవైపు . ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 750 ఎకరాల భూమిని సేకరించిందని, రక్షణ శాఖ కోరిన మేరకు మరో 750 ఎకరాలు సేకరించి మొత్తం 1,500 ఎకరాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని సీఎం వివరించారు. మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండలంలో డీఆర్‌డీఎల్ ఆధ్వర్యంలో చేపట్టనున్న ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు 416.18 ఎకరాల భూమిని కేటాయించేందుకు ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర శక్తి శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, డాక్టర్ మల్లు రవి, జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్, పోరిక బలరాం నాయక్, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తదితరులు పాల్గొన్నారు.

## ఈ శతాబ్దపు అతిపెద్ద మోసం కాంగ్రెస్ మేనిఫెస్టో

**కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై బిఆర్ఎస్ ఛార్జ్‌షీట్**

**కాంగ్రెస్ జలగల పాలనలో... విధ్వంసం వికృతం జలద్రోహం**

**ఈ శతాబ్దపు అతిపెద్ద మోసం కాంగ్రెస్ మేనిఫెస్టో**

**భూములు నిషేధిత జాబితాలో పెట్టి 30శాతం కమీ షన్లు**

**వెయ్యిరోజుల్లో 4.50లక్షల కోట్ల అప్పులు**

**రుణమాఫీ, పెన్షన్లు, ఉద్యోగాలు మోసపూరిత హామీ లే**

**కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై బిఆర్ఎస్ ఛార్జ్‌షీట్**

**రేవంత్ పాలనపై నిప్పులు కక్కిన కేటీఆర్**




**హైదరాబాద్, సెప్టెంబర్ 2 :**

కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ ఛార్జ్‌షీట్ విడుదల చేసింది. బుధవారం రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి 1000 రోజుల దగా పాలనపై హరీశ్ రావుతో కలిసి తెలంగాణ భవన్‌లో చార్జిషీట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో ఎటు చూసినా విధ్వంసం, వికృతం. కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన కాదు.. ఇది పీడన. జలద్రోహం చేస్తున్న జలగల పాలన. ఈ శతాబ్దపు అతిపెద్ద మోసం కాంగ్రెస్ మేనిఫెస్టో పేదల భూములు నిషేధిత జాబితాలో పెట్టి 30శాతం కమీ షన్లు తీసుకుంటున్నారు. అభివృద్ధి పనులు చేయకున్నా, రాష్ట్ర ప్రభుత్వం 4.50లక్షల కోట్ల అపలు చేసింది. కాంగ్రెస్ అసమర్థత ప్రొ మ్యాక్స్, అవినీతి అల్టామ్యాక్స్, అరాచకం ఐమ్యాక్స అంటూ విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని కుక్కలు చింపిన విస్తరిలా తయారుచేసింది. రూ.50వేల కోట్లు రుణమాఫీ చేస్తామని రూ.20వేల కోట్లు చేశారు. రుణమాఫీ చేస్తామని.. సీఎం రేవంత్‌రెడ్డి దేవుళ్ల మీ ద ఒట్టుపెట్టారు. మాఫీ చేయకుండానే 70శాతం మంది రైతులకు కుచ్చుటోపీ పెట్టారు. తెలంగాణను దేశానికే అన్నపూర్ణగా కేసీఆర్ మారిస్తే కాంగ్రెస్ నాశనం చేసింది. రాష్ట్రంలో దరిద్రం దండయాత్ర మొదలుపెట్టి వెయ్యి రోజులు అయింది. రాష్ట్ర సంపదను కొల్లగొట్టే విషయంలో సీఎం, మంత్రులు కొట్టుకుంటున్నారు. కాంగ్రెస్ పాలనలో దిల్లీకి మూటలు పదవుల కోసం కీచులాటలు తప్ప ఏం లేదు. రైతుబంధు బంద్ అయ్యింది. రాహుల్ బంధు మొదలైంది. గోదావరి, కృష్ణా జలాల వాటాల్లో తెలంగాణకు అన్యాయం జరిగితే మిమ్మల్ని వదిలిపెట్టం. కాళేశ్వరం మీ ద కక్షకట్టి.. రైతులను శిక్షిస్తున్నారు. మిస్ వరల్డ్ పోటీలు, మెస్సీ కోసం నిధులు భారీగా ఖర్చు చేస్తారు. కానీ, రైతులకు నీళ్ల ఇచ్చేందుకు మాత్రం డబ్బులు ఖర్చు పెట్టరు. కాంగ్రెస్ వచ్చిన ఏడాదిలోనే 2లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. జాబ్ క్యాలెండర్ పేరిట జాబ్‌లెస్ క్యాలెండర్ ఇచ్చారు. దిల్లీలో రాహుల్ జెన్ జీని వెంటపెట్టుకొని.. ప్రజాస్వామ్యమని కొటేషన్లు చెబుతున్నారు. తెలంగాణలో మాత్రం నిరుద్యోగులపై దాడులు జరుగుతున్నాయని విమర్శించారు. మాజీ మంత్రులు హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో పాటు పలువురు సీనియర్ నేతలు సమావేశంలో పాల్గొన్నారు. ఎంగిలి విస్తరాకుల దగ్గర కుక్కలు కొట్టుకున్నట్లు రాష్ట్ర సంపాదన కోసం మంత్రులు, ముఖ్యమంత్రి తన్నుకున్నారు. ప్రజా పాలన కాదు వెయ్యి రోజుల శని పాలన అన్నారు. వెయ్యి రోజులుగా ప్రజలకు నరకం చూపిస్తున్నారు. ఆర్థిక, సామాజిక విధ్వంసం తప్ప చేసింది ఏమీ లేదన్నారు.

## రెడ్లకో న్యాయం బిసిలకో న్యాయమా!

**ఢిల్లీలో కాంగ్సెస్ పెద్దలతో కొండా సురేఖ భేటీ**

**నాపై చర్యలు తీసుకునే ముందు రేవంత్ సంగతి చూడండి**

**మీడియా ముందు మంత్రి సురేఖ సంచలన వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2:**

నాపై చర్యలు తీసుకునే ముందు సీఎం రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌పై సురేఖ డైరెక్ట్ అటాక్ చేశారు. ఢిల్లీలో హైకమాండ్‌ను కలిసిన అనంతరం ఆమె మీ డియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి పదేళ్లు సీఎం అని తనే చెపకుంటున్నాడు. అది ఎంత వరకు సమంజసమన్నారు. రాష్ట్ర కేబినెట్‌లో ఇతర శాఖ మంత్రులపై అనేక ఆరోపణలు ఉన్నాయి. సీఎంపై మంత్రులు, నేతలు కూడా తీవ్ర అసంతృప్తిగా ఉన్నారని పేర్కొన్నారు. ఇప్పటి వరకు తనని రాజీనామా చేయమని, మరొకటిగాని నాకు ఎవరు చెప్పలేదు. హైకమాండ్‌కు రాతపూర్వకంగా అన్ని వివరాలు తెలియజేశానని తెలిపారు. నా బిడ్డ మాట్లాడితే నాకెందుకు శిక్ష వేస్తారు. రెడ్లలో ఎంతో మంది అనుచిత వ్యాఖ్యలు చేశారు. వారిపై ఎందుకు చర్యలు తీసుకోరని ప్రశ్నించారు. బీసీకి ఒక న్యాయం ఇతర సామాజిక వర్గాలకు మరో న్యాయమా అని



ప్రశ్నించారు. అంతాసద్దుమణిగింది అనుకునే తరుణంలో సురేఖ వ్యాఖ్యల అంతరార్థం ఏంటనే చర్చ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతున్నది. ఢిల్లీలో రాజీ మంత్రం బెడిసికొట్టడం వల్లే ఆమె ఇలా మాట్లాడుతుందే మోనని రాజకీయ విశ్లేషకులు అనుమానిస్తున్నారు. మరోవైపు సురేఖపై అధిష్ఠానానికి సీఎం నివేదికను అందజేశారు. సాధ్యమైనంత త్వరగా ఆమె చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిసింది. కొండా సరేఖపై హైకమాండ్ చర్యలు తీసుకునే అవకాశం ..మిగతా 2లో

## అయోధ్య ట్రస్ట్ సీఈఓగా జితేంద్ర మిశ్రా

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2 :**

అయోధ్య రామాలయ ట్రస్ట్ సీఈఓగా ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్రా ఎంపికయ్యారు. ఈ మేరకు జన్మభూమి ట్రస్ట్ కమిటీ నిర్ణయం తీసుకుంది. 5,585 దరఖాస్తులను పరిశీలించిన కమిటీ 39 ఏళ్లపాటు ఎయిర్‌ఫోర్స్‌లో సేవలందించిన జితేంద్ర మిశ్రాను ఆలయ ట్రస్ట్ సీఈఓగా నియమిస్తున్నట్లు ప్రకటించింది. భారత వైమానిక దళానికి సంబంధించిన ఎన్నో ఆపరేషన్లలో కీలకంగా పని చేసిన మిశ్రా గతేడాది జరిగిన ఆపరేషన్ సిందూర్ సమయంలో వెస్టర్న్ కమాండర్‌గా సేవలందించారు. 2026 ఏప్రిల్లో ఆయన ఎయిర్‌ఫోర్స్ కమాండర్‌గా రిటైరైయ్యారు. ఆపరేషన్ సిందూర్‌లో తన కృషికి గుర్తింపుగా ..మిగతా 2లో



## అమెరికా, ఇరాన్‌ల మధ్య పరస్పర దాడులు

**పెళ్లి వేడుకపై అమెరికా క్షిపణి దాడి**

**ఐదుగురు మృతి, 50 మందికి గాయాలు**

**ప్రతీకార దాడులకు దిగిన ఇరాన్ సైన్యం**

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2 :**

పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు మొదలయ్యాయి. అమెరికా దాడులతో మళ్లీ అనిశ్చితి ఏర్పడింది. మంగళవారం రాత్రి అమెరికా దాడులు చేయడంతో ఇరాన్ కూడా ప్రతీకార దాడులకు దిగింది. ఇందుకు సంబంధించి ఇరాన్ మీ డియాలో పలు కథనాలు వెలువడ్డాయి. ఇరాక, జోర్డాన్‌పై ఇరాన్ ప్రత్యేక సైనిక దళం ఐఆర్‌జీసీ దాడి చేసింది. కువైత్, బహ్రెయిన్‌లో కూడా పేలుళ్లు సంభవించాయి. సిరిక ప్రాంతంలో అమెరికా దాడి వల్ల ఓ పెళ్లింట విషాదం సంభవించిందని ఇరాన్ మీ డియా పేర్కొంది. ఓ చిన్నారి సహా నలుగురు మృతి చెందారని, 50 మంది గాయపడ్డారని తెలిపింది. ఈ ఉదంతంపై ఇరాన్



సుప్రీం లీడర్ మండిపడ్డారు. యూఎస్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. యూఎస్‌కు తమ సైన్యం మర్చిపోలేని గుణపాఠం చెబుతుందని ఐఆర్‌జీసీ ప్రతినిధి హుస్సేన్ మొహబి పేర్కొన్నారు. ఈ దాడులు ఎందుకు చేశామా అని చింతించేలా చేస్తామని హెచ్చరించారు.

# ఫతేనగర్ సమస్యలపై ఎంపీ ఈటల రాజేందర్‌కు కంచి మహేందర్ వినతి

**బ్రిడ్జి నిర్మాణం, శ్మశానవాటిక అభివృద్ధి పనులు త్వరితగతిన చేపట్టాలని విజ్ఞప్తి**

**అధికారులతో మాట్లాడి సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేస్తా.. ఎంపీ ఈటెల రాజేందర్**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 2 :**

కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ దృష్టికి బీజేపీ సీనియర్ నాయకులు కాంచి మహేందర్ తీసుకెళ్లారు. ఫతేనగర్‌లో పర్యటించిన ఎంపీ ఈటల రాజేందర్‌కు స్థానిక సమస్యలను కాంచి మహేందర్ వివరించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.బ్రిడ్జి సమస్యకు శాశ్వత పరిష్కారం కోరిన కంచి మహేందర్ఫతేనగర్‌లో చాలాకాలంగా స్థానిక ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న బ్రిడ్జి సమస్యను కంచి మహేందర్ ఎంపీ ఈటల రాజేందర్ దృష్టికి ప్రత్యేకంగా తీసుకెళ్లారు. వంతెన సౌకర్యం సక్రమంగా లేకపోవడంతో ప్రజలు, వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన వివరించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ కూడ సమస్య తీవ్రతను ఎంపీకి వివరించారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరితగతిన చేపట్టాల్సిన అవసరం ఉందని వారు కోరారు. స్థానికుల



సమస్యలను సావధానంగా విన్న ఎంపీ ఈటల రాజేందర్ స్పందిస్తూ, బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన చర్యలను త్వరలోనే చేపడతామని హామీ ఇచ్చారు. అవసరమైన ప్రక్రియను పూర్తి చేసి భూమిపూజ నిర్వహించి నిర్మాణ పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

**శ్మశానవాటిక సమస్యలపై ఎంపీకి వివరాలు**

అనంతరం కాంచి మహేందర్‌తో కలిసి ఎంపీ ఈటల రాజేందర్ పాత విమానాశ్రయం ప్రాంతంలోని శ్మశానవాటికను సందర్శించారు. అక్కడి పరిస్థితులను పరిశీలించి, స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో శ్మశానవాటిక అభివృద్ధి కోసం కొన్ని పనులు ప్రారంభమైనప్పటికీ అవి పూర్తికాకపోవడంతో ప్రజలకు పూర్తిస్థాయి సౌకర్యాలు అందుబాటులోకి రాలేదని కాంచి మహేందర్ ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా ఈ సమస్య పరిష్కారంపై తగిన శ్రద్ధ చూపడం లేదని, దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. శ్మశానవాటికలో మిగిలిపోయిన అభివృద్ధి పనులను పూర్తి చేయడంతో పాటు ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాలని ఎంపీని కోరారు.

**అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తాం.. ఈటల రాజేందర్**

స్థానిక సమస్యలపై స్పందించిన ఎంపీ ఈటల రాజేందర్, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా బ్రిడ్జి నిర్మాణం, శ్మశానవాటిక అభివృద్ధి వంటి ప్రజలకు నేరుగా ఉపయోగపడే అంశాలపై త్వరితగతిన చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రజా సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేసిన కాంచి మహేందర్‌కు స్థానిక ప్రజలు అభినందనలు తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. ఈ పర్యటనలో బీజేపీ సీనియర్ నాయకులు, ఫతేనగర్ డివిజన్ , కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మహానేత వైఎస్సార్ ఆశయాలే స్ఫూర్తి

**ఏఎంసీ వైస్ చెర్మన్ సాదుల పవన్ కుమార్**

**నంగునూర్, సెప్టెంబర్ 02:**

మహానేత, స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డా. వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాలే తమకు స్ఫూర్తి అని ఏఎంసీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్ అన్నారు. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా నంగునూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం సాదుల పవన్ కుమార్ ఎండీ. ఇమ్రాన్ మాట్లాడుతూ.. వైఎస్సార్ గొప్ప ప్రజా నాయకుడని అన్నారు. పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల కోసం ఆయన ఎంతో కృషి చేశారని



తెలిపారు. రైతుల సంక్షేమానికి వైఎస్సార్ పెద్దపీట వేశారని గుర్తు చేశారు. ఆరోగ్యం, విద్య రంగాలకు ప్రాధాన్యం ఇచ్చారని అన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు చేపట్టిన పాదయాత్ర చారిత్రాత్మకమని పేర్కొన్నారు.ప్రజలతో మమేకమై వారి కష్టాలను తెలుసుకున్న నాయకుడు వైఎస్సార్ అని కొనియాడారు. ఆయన భౌతికంగా లేకపోయినా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. వైఎస్సార్ ఆశయాలను కొనసాగించడమే ఆయనకు నిజమైన నివాళి అని సాదుల పవన్ కుమార్ ఎండీ ఇమ్రాన్ అన్నారు. ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ గుట్టం రంగారెడ్డి, గట్లమల్యాల మాజీ సర్పంచ్ కర్ణకంటి రవీంద్ర. పాక్స్ డైరెక్టర్ కరెడ్ల వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సామ్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, బొల్లు సంజీవ్ యాదవ్, బడే అశోక్, నవీన్, సోప్పరి రాజ్ కిరణ్, శంకరయ్య, సదానందం, మహేష్, శేఖర్, భాను, రాజు, శివ,బాబు పాలపు కనకయ్య గౌడ్, అభినయ్ కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు పాల్గొన్నారు. వైఎస్సార్‌కు ఘన నివాళులు అర్పించారు.





## పెండింగ్ స్కాలర్‌షిప్‌లు వెంటనే చెల్లించాలి

**విద్యార్థుల సమస్యలపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తాం..**

**ఎబీవీపీ వినతిపై ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి హామీ..**

**పటాన్ చెరు, సెప్టెంబర్ 2:**

విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి అవసరమైతే అసెంబ్లీ వేదికగా ప్రభుత్వాన్ని నిలదీస్తామని ఆయన స్పష్టం చేశారు. పెండింగ్ స్కాలర్‌షిప్‌లను వెంటనే చెల్లించాలని కోరుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో విద్యార్థులు బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు సకాలంలో అందకపోవడంతో పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన స్కాలర్‌షిప్‌ల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ ఒక్క విద్యార్థి చదువుకు దూరం కాకూడదని పేర్కొన్నారు.పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలకు సంబంధించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని, విద్యార్థుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వం నుంచి సమాధానం కోరుతామని తెలిపారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కో ఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, సీనియర్ నాయకులు అశోక్, మేరాజ్ ఖాన్, చెన్నారెడ్డి, శ్రీకాంత్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య ట్రస్ట్ సీఈఓగా జితేంద్ర మిశ్రా

మొదటి పేజీ తరువాయి...

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీ దుగా సర్వోత్తమ యుద్ధ సేవ మెడల్‌ను అందుకున్నారు. రామాలయ ట్రస్ట్‌లో ముగ్గురు కొత్త సభ్యులను కూడా కమిటీ నియమించింది. మదన్ మోహన్ పాండే, మహేశ్ భగచంద్కా, నిర్మలా యాదవ్‌లను సభ్యులుగా ఎంపిక చేసింది. కొన్ని నెలల క్రితం అయోధ్య రామాలయ విరాళాల్లో దుర్వినియోగం జరిగిన విషయం తెలిసిందే. అందుకే ట్రస్ట్ ప్రక్షాళన దిశగా ఈ మేరకు మార్పులు అనివార్యమయ్యాయి. రాములోరి నిధులు కాజేసిన కేసులో ఎనిమిది మంది ఇప్పటికే అరెస్టయ్యారు. దీంతో అప్పటి జనరల్ సెక్రటరీ చంపత్ రారు తన పదవికి రాజీనామా చేశారు. ఈ వ్యవహారంతో ఒక్కసారిగా దేశంలో దుమారం రేగిన సంగతి తెలిసిందే.

## రెడ్లకో న్యాయం బిసిలకో న్యాయమా!

మొదటి పేజీ తరువాయి...

ఉన్నట్లు సమాచారం. కాంగ్రెస్ అధిష్టానం నుంచి పిలుపు రావడంతో ఢిల్లీకి వెళ్లిన మంత్రి కొండా సురేఖ. పలువురు పార్టీ పెద్దలతో భేటీ అవుతున్నారు. ఇందులో భాగంగా బుధవారం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో మంత్రి సమావేశమ య్యారు. అనంతరం మీ డియాతో నిర్వహిం చిన చిట్‌చాట్‌లో సురేఖ మాట్లాడుతూ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిశానని, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో ఇంకా మాట్లాడలేదని అన్నారు. అధిష్ఠానం ఏం చేస్తుందో వేచిచూస్తు న్నట్లు తెలిపారు. రాజీనామా చేయాలని తనను కోరలేదని చెప్పారు. బీసీ అయిన తనకు ఒక న్యాయం ఇతర సామాజిక వర్గాలకు మరో న్యాయం పాటిస్తారా అని కొండా సురేఖ ప్రశ్నించారు. కేబినెట్‌లో ఉన్న ఇతర సామాజికవర్గాల నేతలపై పెద్దఎత్తున అనేక ఆరోపణలు ఉన్నాయన్నారు.



## బొల్లారంలో ఘనంగా వైఎస్సార్ వర్ధంతి

**పేదల సంక్షేమానికి వైయస్సార్ చేసిన సేవలు చిరస్మరణీయం:**

**272 డివిజన్ కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి**

**పటాన్ చెరు, సెప్టెంబర్ 2 :**

దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 17 వ వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్వర్గీయ వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ వైయస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పేదలు, రైతులు, కార్మికులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు. ప్రజల సంక్షేమ కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ నాయకులు వి చంద్రారెడ్డి,ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, ఐ ఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మారెడ్డి , అబ్దుల్ బషీర్, శంకర్ నారాయణ తదితరులు పాల్గొని వైయస్సార్ కు నివాళులర్పించారు.





## ఐడిఎ బొల్లారం ఐడియా కాలనీలో అభివృద్ధి పనుల పరిశీలన

**పటాన్ చెరు, సెప్టెంబర్ 2 :**

అభివృద్ధి పనుల కోసం కేటాయించిన నిధులను వెచ్చించి చేపడుతున్న రోడ్డు నిర్మాణం పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం పరిశీలించారు. సిఎంసి 272 డివిజన్ పరిధిలోని ఐడిఎ కాలనీలోని శ్రీ మాతాజీ ఎలక్ట్రికల్స్ నుంచి మంజీరా వాటర్ ట్యాంక్ వరకు నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణం పనులను కాంగ్రెస్ యువ నాయకుడు అబ్దుల్ బషీర్ నేతృత్వంలో సైదుల్, ఉపేందర్, హరి, చింటూ, శ్రీను, రోడ్డు కాంట్రాక్టర్ మహేష్ తదితరులు పరిశీలించారు. నిర్మాణం పనుల్లో పూర్తి నాణ్యత ప్రమాణాలు పాటించాలని రోడ్డు నిర్మాణం నిర్వాహకులకు సూచించారు.



## పేదల గుండెల్లో చిరస్థాయిగా వైఎస్సార్: డప్పు రాజు

**పటాన్‌చెరు, సెప్టెంబర్ 2 :**

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం బీరంగూడ చౌరస్తాలోని ఆయన విగ్రహానికి వైఎస్సార్‌సీపీ రాష్ట్ర నాయకులు డప్పు రాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం స్థానికులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డప్పు రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో వైఎస్సార్ "ప్రజలే నా కుటుంబం" అనే భావనతో పాలన సాగించారని కొనియాడారు. రైతులకు ఉచిత విద్యుత్, పేదలకు ఆరోగ్యశ్రీ, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇందిరమ్మ ఇళ్లు, జలయజ్ఞం వంటి చారిత్రాత్మక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి కోట్లాది నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపారని గుర్తుచేశారు. ఆయన ప్రవేశపెట్టిన ప్రజారంజక పథకాలే నేటికీ ప్రజల హృదయాల్లో ఆయనను 'మహానేత'గా నిలిపాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు కిస్మత్‌పూర్ సెక్షన్‌లో విద్యుత్ సరఫరాల అంతరాయం

**బండ్లగూడ, సెప్టెంబర్ 2:**

కిస్మత్ పూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో విద్యుత్ తీగల కు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించటం, నిర్వహణ పనుల నిమిత్తం గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ మల్లేష్ రాజ్ తెలిపారు. ఉదయం 11:30 నుండి మధ్యాహ్నం 01:30 వరకు భవానీ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన డి.డి కాలనీ, మిడ్‌సిటీ కాలనీ, ఆదర్శ్ నగర్ రోడ్ నెం. 7,8,9,10, అభ్యుదయానగర్ కాలనీ, ఇందిరమ్మ కాలనీ 60 చ.అ., మంచన్‌పల్లి ఎన్‌క్లేవ్, వీరబ్రమేంద్ర కాలనీ, సత్య ఎన్‌క్లేవ్, జాన్వి ఎన్‌క్లేవ్ ప్రాంతాలలో సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.



## బడుగు, బలహీన వర్గాల కోసం ఎన్నలేని కృషి చేసిన మహా నాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి

**వై.ఎస్.ఆర్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన వెంకటేష్ గౌడ్**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 2 :**

పేదల పెన్నిధి, అభివృద్ధి ప్రదాత, జన హృదయాల్లో చెరగని ముద్రవేసి దివికెగిసిన నేత స్వర్గీయ డాక్టర్ వై.ఎస్.రాజశేఖర రెడ్డి వర్ధంతి సందర్భంగా ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కార్యాలయంలో వై.ఎస్.ఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ రాజేశేఖర్ రెడ్డి బడుగు బలహీన వర్గాల కోసం ఎనలేని కృషి చేశారని, ఫీజు రియంబర్స్మెంట్, జలయజ్ఞం, ఆరోగ్యశ్రీ, రచ్చబండ లాంటి ఎన్నో కార్యక్రమాలు తీసుకొచ్చి ప్రతి పేదవాడి గుండెలో ఆయన బ్రతికే ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, గోపాల్, పోశెట్టిగౌడ్, పాండుగౌడ్, షౌకత్ అలీ మున్నా, లింగం, సుధాకర్, శ్యామ్, ఇస్మాయిల్, ఖలీమ్, ఖాజా, గౌస్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు నేటికి చెరపని ముద్ర దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించే అధ్యాయం

**కోట్లాది మందికి ఆపద్బాంధవుడిగా నిలిచి, ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన వైయస్ఆర్.. చరిత్ర మర్చిపోలేని పేరు.. జనం గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన పేరు**

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 2:**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా కేపిహెచ్బి బస్‌స్టాండ్‌లో బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షుడు రాజేష్ గౌడ్, బాలాజీనగర్ లో డివిజన్ మాజీ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలకి టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ముఖ్యఅతిథిగా హాజరై డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ప్రజల కోసం పనిచేసిన నాయకుడు ప్రజల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయిన నాయకుడు వైఎస్సార్. ఆయనను కోల్పోయి 17 ఏళ్లు గడిచినా ప్రజల మనసుల్లో ఆయనపై ఉన్న అభిమానం మాత్రం చెరిగిపోలేదు అని అన్నారు. వైయస్ఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు నేటికి చెరపని ముద్ర దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించే అధ్యాయం అని అన్నారు. పేదలకు ఉచిత కార్పొరేట్ వైద్యం అందించిన మహత్తర పథకం ఆరోగ్య శ్రీ. కోట్లాది మంది పేద బిడ్డలకు ఉచిత విద్యను అందించి చదువులకు బరోసా కల్పించిన పథకం ఫీజు రియంబర్స్మెంట్. ఉచిత విద్యుత్ ద్వారా రైతు సంక్షేమానికి, జలయజ్ఞంతో సాగునీటి రంగానికి సరికొత్త నడక నేర్పిన అపర భగీరథుడు వైయస్ఆర్.108,104 అంబులెన్స్ సేవలు, రైతులకు వ్యవసాయ రుణాలు మాఫీ లాంటి ఎన్నో పథకాలు నేటికి చిరస్మరణీయమని పేర్కొన్నారు. జీవితంలో ఆఖరి గంటలు కూడా ప్రజా సంక్షేమం గురించే అలోచించిన మహానేత వైయస్ఆర్ అని అన్నారు. వైయస్ఆర్ ఆశయాలు, ప్రజా సంక్షేమ స్ఫూర్తిని కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని నాయకులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, కేపిహెచ్బి డివిజన్ అధ్యక్షులు అరవింద్ రెడ్డి, ఖైత్లాపూర్ డివిజన్ అధ్యక్షులు కలికోట శంకర్, సీనియర్ నాయకులు కొప్పిశెట్టి దినేష్ కుమార్, బి బ్లాక్ అధ్యక్షురాలు సంధ్య, మహిళా నాయకురాలు స్వరూప గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ ఫణి కుమార్, జహంగీర్, బచ్చు మల్లి, కల్పన, వాణి, సుజాత, యాదగిరి, జిబిన్, పిడికిటి గోపాల్ చౌదరి, మహిళా కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వైయస్ఆర్ అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యుత్ ఉద్యోగులు అంకితభావంతో పని చేయాలి

**బీటీపీయస్ చీఫ్ ఇంజనీర్ బిచ్చన్న**



**పాల్వంచ ,సెప్టెంబర్02 మన వెలుగు ప్రతినిధి :** బీటీపీఎస్ లో పనిచేస్తున్న విద్యుత్ ఉద్యోగులు అంకితభావంతో పనిచేయాలని ఆ కర్మాగార చీఫ్ ఇంజనీర్ బిచ్చన్న పిలుపునిచ్చారు. బిటిపియస్ ఉద్యోగులకు గత ఐదు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న కోల్, డస్ట్ అలవెన్స్ లను మంగళవారం మంజూరు చేశారు. ఈ సందర్భంగా బీటీపీఎస్ లో తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ యూనియన్-1535 ఆధ్వర్యంలో బిచ్చన్న ను బుధవారం సన్మానించారు. అనంతరం యూనియన్ సభ్యులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఉద్యోగులు వృత్తిపరమైన నైపుణ్యాన్ని పెంపొందించుకుంటూ అధిక విద్యుత్పత్తికి కృషి చేయాలని పేర్కొన్నారు. సంస్థ భవిష్యత్తుతోపాటు ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. యూనియన్ బిటిపిఎస్ రీజినల్ అధ్యక్షులు వి. ప్రసాద్ మాట్లాడుతూ కర్మాగారంలోని హౌస్ కీపర్లు, ఆఫీస్ సబార్డినేట్ లను జేపీఎ లుగా కన్వర్షన్ చేసే ప్రక్రియను ప్రారంభించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బిటిపిఎస్ రీజినల్ ప్రధాన కార్యదర్శి ఆర్. రామచందర్,వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం. రాజ మనోహర్, ముత్యాలరావు, ఉపాధ్యక్షులు జాన్ రెడ్డి, వీరబాబు, రత్నాకర్, పుల్లారావు ఆనందరావు, సత్యనారాయణ, ఎం. రవికుమార్, రమణ, పెనుగొండ రమేష్, మహిళా నాయకురాలు సునీత, రమణ,ఆఫీస్ సబర్డినేట్లు సలీం,రాము, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.



## పదోన్నతి పొందిన బీసీ డెవలప్‌మెంట్ అధికారిణి జి.జ్యోతికి కలెక్టర్ దివాకర టిఎస్ అభినందనలు

**ఖమ్మం, సెప్టెంబర్ 3 (భద్రాద్రి న్యూస్):** ఖమ్మం జిల్లా బీసీ డెవలప్‌మెంట్ అధికారిగా విధులు నిర్వహిస్తూ డిప్యూటీ డైరెక్టర్‌గా పదోన్నతి పొందిన జి. జ్యోతి బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ దివాకర టి.ఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి, పూలమొక్కను కలెక్టర్‌కు అందజేశారు. పదోన్నతి పొందిన జ్యోతికి కలెక్టర్ దివాకర టిఎస్ అభినందనలు తెలియజేసి, నూతన బాధ్యతల్లో మరింత సమర్థవంతంగా సేవలందించాలని ఆకాంక్షించారు.

## అనారోగ్య బాధితురాలికి రూ.3 లక్షల LOC అందజేత



**దమ్మపేట భద్రాద్రి న్యూస్ సెప్టెంబర్ 2:** దమ్మపేట మండలంలోని చంద్రుగొండ గ్రామానికి చెందిన కుందవరపు గుబ్బలమంగమ్మ హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు. ఆమె వైద్య ఖర్చుల నిమిత్తం రూ.3 లక్షల ఎల్‌ఓసీ మంజూరు కాగా, సంబంధిత పత్రాలను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆపదలో ఉన్న కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తూ మంజూరు చేసిన రూ.3 లక్షల విలువైన ఎల్‌ఓసీని మండల నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# గిరిజన ఆదివాసీ బిడ్డ శిరీషకు న్యాయం చేయాలి

**- బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ**
**- కోటి రూపాయల నష్టపరిహారం, కుటుంబ సభ్యుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి**
**- బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి డిమాండ్**

**కొత్తగూడెం అర్బన్, సెప్టెంబర్ 2 (భద్రాద్రిన్యూస్ ):** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడలోని ప్రేమ్ కేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో స్టాఫ్ నర్స్‌గా పనిచేస్తున్న గిరిజన ఆదివాసీ బిడ్డ శిరీషను అత్యాచారం చేసి, అత్యంత దారుణంగా హత్య చేసిన ఘటనను నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సముద్రాల గాయత్రి ఆధ్వర్యంలో బుధవారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీజేపీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో గిరిజనుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా ఉన్నత పదవుల్లో ఉన్న నాయకులు శిరీష కుటుంబానికి న్యాయం జరిగేలా ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. గిరిజన శాఖ మంత్రి సీతక్క శిరీష కుటుంబాన్ని ఏ విధంగా ఆదుకుంటారో స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు కూడా ఈ ఘటనపై స్పందించి, బాధిత కుటుంబానికి అండగా నిలవాలని కోరారు. శిరీష కుటుంబానికి వెంటనే రూ.1 కోటి నష్టపరిహారం అందించాలని, ఆమె తమ్ముడికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గిరిజన ఆదివాసీ బిడ్డ శిరీష కుటుంబానికి న్యాయం జరిగే వరకు భారతీయ జనతా పార్టీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ జాటోత్ వెంకన్న నాయక్, 4వ డివిజన్ కార్పొరేటర్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు చెరుకు భాగ్యలక్ష్మి, ఎస్టీ మోర్చా అధ్యక్షురాలు స్వాతి, మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శులు జిల్లా స్వప్న, అపర్ణ, జిల్లా కార్యవర్గ సభ్యురాలు పద్మ, మహిళా మోర్చా కార్యదర్శి ఆశ, సంధ్య, కొల్లి అనిత, మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలు రావుల పద్మ, భోగలక్ష్మి, బీమల్ సునీత, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొనగంటి రాజు,




యువ మోర్చా భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి కోల హరీష్, ఎస్టీ మోర్చా జిల్లా కార్యదర్శి బట్టు శివ, యువ మోర్చా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ధరావత్ నరేష్, చుంచుపల్లి మండల ప్రధాన కార్యదర్శులు బుర్ర సతీష్, రతన్లాల్ పాసి, నర్సింగ్ కాలేజీ విద్యార్థులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యోగులు అంకితభావంతో పని చేయాలి

**- బీటీపీయస్ చీఫ్ ఇంజనీర్ బిచ్చన్న**



**పాల్వంచ ,సెప్టెంబర్02 (భద్రాద్రి న్యూస్):** బీటీపీఎస్ లో పనిచేస్తున్న విద్యుత్ ఉద్యోగులు అంకితభావంతో పనిచేయాలని ఆ కర్మాగార చీఫ్ ఇంజనీర్ బిచ్చన్న పిలుపునిచ్చారు. బిటిపియస్ ఉద్యోగులకు గత ఐదు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న కోల్, డస్ట్ అలవెన్స్ లను మంగళవారం మంజూరు చేశారు. ఈ సందర్భంగా బీటీపీఎస్ లో ఖ్రాజుఖ ( తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ యూనియన్)-1535 ఆధ్వర్యంలో బిచ్చన్న ను బుధవారం సన్మానించారు. అనంతరం యూనియన్ సభ్యులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఉద్యోగులు వృత్తిపరమైన నైపుణ్యాన్ని పెంపొందించుకుంటూ అధిక విద్యుత్పత్తికి కృషి చేయాలని పేర్కొన్నారు. సంస్థ భవిష్యత్తుతోపాటు ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. యూనియన్ బిటిపిఎస్ రీజినల్ అధ్యక్షులు వి. ప్రసాద్ మాట్లాడుతూ కర్మాగారంలోని హౌస్ కీపర్లు, ఆఫీస్ సబార్డినేట్ లను జేపీఎ లుగా కన్వర్షన్ చేసే ప్రక్రియను ప్రారంభించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బిటిపిఎస్ రీజినల్ ప్రధాన కార్యదర్శి ఆర్. రామచందర్,వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం. రాజ మనోహర్, ముత్యాలరావు, ఉపాధ్యక్షులు జాన్ రెడ్డి, వీరబాబు, రత్నాకర్, పుల్లారావు ఆనందరావు, సత్యనారాయణ, ఎం. రవికుమార్, రమణ, పెనుగొండ రమేష్, మహిళా నాయకురాలు సునీత, రమణ,ఆఫీస్ సబర్డినేట్లు సలీం,రాము, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు

# వూకె శిరీష పై అత్యాచారం చేసి హత్య చేసిన కామంధుడు సన ఉల్లాఖాన్ ను కఠినం గా శిక్షించాలి

- పాస్ట్ ట్రాక్ కోర్ట్ ని ఏర్పాటు చేసి త్వరగా శిక్ష పడేలా ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలి.
- వూకె శిరీష కుటుంబానికి ఒక ప్రభుత్వ ఉద్యోగం మరియు నష్ట పరిహారం ప్రభుత్వం ఇవ్వాలి
- తెలంగాణ లొ అగ్రకుల ధనికులకి ఒక, పేదలకు ఒక న్యాయం
- కార్తీక రెడ్డి మహిళా ని రేప్ చేసి హత్యచేసిన వారిని రెండు రోజుల్లో ఎన్కౌంటర్
- శిరీష హంతకుడిని అరెస్ట్ చేయడం లొ ఇంత నిర్లక్ష్యమా...
- ఆదివాసీ ల పట్ల నిర్లక్ష్యం సరైంది కాదు



**గుండాల సెప్టెంబర్ 2 భద్రాద్రి న్యూస్ :** కాచనపల్లి గ్రామంలో ఊకె శిరీష హత్య ని నిరసిస్తూ నిరసన మరియు కొవ్వొత్తులతో నివాళి వూకె శిరీష ని అత్యాచారం చేసి చంపినా సన ఉల్లాఖాన్ ని కఠినం గా శిక్షించాలని, పాస్ట్ ట్రాక్ కోర్ట్ ని ప్రభుత్వం ఏర్పాటు చేయాలనీ ప్రగతిశీల యువజన సంఘం౹ర్రా జిల్లాకమిటీ సభ్యుడు కామ్రేడ్ అటికం శేఖర్౹ర్రా మండల కార్యదర్శి యనగంటి లాజర్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈరోజు గుండాల మండలం కాచనపల్లి గ్రామం, పై గుంపులో ఆదివాసీ మహిళాలు యువకులు కలిసి నిరసన కార్యక్రమం, నివాళి అర్పించిన అనంతరం ౹ర్రా జిల్లా నాయకుడు అటికం శేఖర్ మాట్లాడుతు అశ్వారావుపేట నియోజకవర్గం, ములకలపల్లి మండలం చెవిటిగూడెం గ్రామనికి చెందిన వూకె శిరీష హైదరాబాద్ లోని ఒక ప్రైవేట్ హాస్పిటల్ లొ నర్సింగ్ గా విధులు నిర్వహిస్తు ఉపాధి పొందుతున్న ఆదివాసీ యువతీ పై బీహార్ రాష్ట్రానికి చెందిన సన ఉల్లాఖాన్ అనే వ్యక్తి మానవత్వం లేకుండా హత్య చేసి, మృతదేహం పై అత్యాచారం చేయడం దూర్మార్గం అని,వెంటనే శిక్షించాలని, అత్యంత పేదరికం తో బాధ పడుతూ, విద్యా పై ఇష్టం తో కష్టపడి చదువుకున్న ఆదివాసీ యువతీ, ఉద్యోగం సాధించిందని, కుటుంబన్ని ఆసరాగా ఉంటుందని, ఇలాంటి సమయం లొ కుటుంబానికి దూరం కావడం బాధాకరం అని, శిరీష కుటుంబన్ని ప్రభుత్వం ఉద్యోగం, నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలని, అగ్ర కులం లొ అమ్మాయిల పై అత్యాచారానికి పాల్పడిన వ్యక్తులను రెండు రోజుల లొ పోలీస్ లు ఎన్కౌంటర్ చేసారని, మరి ఆదివాసీ యువతీ పై అత్యాచారం చేసి, హత్య చేసిన వాడిని ఎందుకు చట్టం ముందు నిలపలేదని ప్రశ్నించారు. అగ్రకుల ప్రజల కు ఒక న్యాయం, చిన్న అణగారిన ఆదివాసీ ప్రజలకు ఒక న్యాయం జరుగుతుంది అని, ఆదివాసీ సమాజం పట్ల చిన్నచూపు తగదు అని, మహిళా లకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని, లేకుంటే ఆదివాసీ లతో కలిసి ప్రగతిశీల యువజన సంఘం౹ర్రా ౹ర్రాజౌ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన చేస్తామనితెలిపారు.

ఈ కార్యక్రమం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు పూనెం రంగన్న, డివిజన్ నాయకులు బోర్ర వెంకన్న, భోమ్మెర వీరన్న, సంపత్, వూకె కౌసల్య,వూకె గౌరయ్య, శారద, శాంత, కృష్ణ కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## గుండె వ్యాధులకు ఉచిత కన్సల్టేషన్ విజయవంతం

**- వైరాలో సాకేత్ కృష్ణ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ నందు ఉచిత పరీక్షలు**



**వైరా, ఆగస్టు2,( భద్రాద్రి న్యూస్) :** వైరా నియోజకవర్గ పట్టణ పరిధిలో సాకేత్ కృష్ణ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ నందు బుధవారం హైదరాబాద్ మలక్పేట యశోద హాస్పిటల్ నిర్వహించిన గుండె వ్యాధులకు ఉచిత కన్సల్టేషన్ నిర్వహించారు. ప్రముఖ కార్డియాలజిస్ట్ శబరినాథ్ సముద్రాల రోగులను పరీక్షించి తగిన సూచనలు, సలహాలు అందించారు. గుండె దడ, ఆయాసం పుట్టుకతో వచ్చే గుండె జబ్బులు అని ఆయన పరీక్షించారు. తగు జాగ్రత్తలు తీసుకొని వెంటనే డాక్టర్ సలహాలను పాటించాలని ఆయన రోగులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సాకేత్ కృష్ణ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, డాక్టర్ సతీష్ కుమార్, హాస్పటల్ నర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వైరాలో కాంగ్రెస్ పాలనపై మండిపడ్డ బిఆర్ఎస్ పార్టీ

**- నిరసన కార్యక్రమంలో ఆర్ జె సి కృష్ణ, కృష్ణార్జున్ రావు, మాజీ శాసన సభ్యురాలు చంద్రావతి, బాణాల,**



**వైరా, ఆగస్టు 2,( భద్రాద్రి న్యూస్ ) :** వైరా నియోజకవర్గ పట్టణ మున్సిపాలిటీ తాసిల్దార్ కార్యాలయం ముందు బుధవారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జున రావు, బాణాల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ ఆర్ జె సి కృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని, వెయ్యి రోజుల విఫల పాలనపై బిఆర్ఎస్ శంఖం పూరించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, ప్రజలను మోసం చేస్తుందని, ఆరు గ్యారెంటీలు, 420 హామీలను అమలు చేయని దద్దమ్మ ప్రభుత్వం అని, రాబోయేది టిఆర్ఎస్ ప్రభుత్వమే అని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. మాయమాటలతోటి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, హామీల అమలులో విఫలమైందని ఆరోపించారు. వికలాంగుల పింఛన్లు ఎక్కడ, మహిళలకు ఇస్తామన్న ఒంటరి మహిళ 2,500 ఎక్కడ, ఆడబిడ్డల పెళ్ళికి ఇస్తామన్న తులం బంగారం ఎక్కడ, నిరుద్యోగ భృతి ఎక్కడ అని ఆర్ జె సి కృష్ణ ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఇప్పుడు వాటి అమలపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి అని, బిఆర్ఎస్ హయాంలో రైతు సంక్షేమానికి పెద్దపీట వేశామని, రైతుబంధు, రైతు భీమా, రుణమాఫీ వంటి పథకాలతో రైతులు అండగా నిలిచామని కృష్ణ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధును హరకొరగా అమలు చేస్తుందని రుణమాఫీ కూడా పూర్తిస్థాయిలో అమలు కాలేదని ఆరోపించారు. పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. విద్యార్థుల పరిస్థితి చాలా దయనీయమని ఫీజు రియంబర్స్మెంట్ సక్రమంగా అందక విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారని, గురుకుల విద్యార్థులు సైతం అనేక సమస్యలతో అవస్థలు పడుతున్నారని, ప్రభుత్వం విద్యారంగంపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజా సమస్యల పరిష్కారం కోసం బిఆర్ఎస్ నిరంతరం పోరాటాలు చేస్తుందని, ఆర్ జె సి కృష్ణ స్పష్టం చేశారు కేసీఆర్ తిరిగి రావడం పక్కా అని, రామరాజ్యం రావడం ఖాయమని, రాబోయే రోజుల్లో ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి, భానోత్ మనీషా లక్ష్మి, లక్కవత్ గిరిబాబు, బిఆర్ఎస్ జిల్లా నాయకులు కట్ట కృష్ణార్జున రావు, వర్మ విశ్వేశ్వరరావు, బాణాల వెంకటేశ్వరరావు, మద్దెల రవి, పొట్ల శ్రీనివాసరావు , సిరిపురం సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు, అప్పం సురేష్, షేక్ లాల్ మహమ్మద్, గోడ పోతుల బాబు, మాజీ సర్పంచ్ బట్టా భద్రయ్య , కొత్త వెంకటేశ్వరరావు, కౌన్సిలర్ చిలక చిన్న కోటయ్య, కిలారి కిరణ్, చాపల మడుగు రామ్మూర్తి, సీతా కుమారి, ఎదుల వీరభద్రం, మరికంటి శివ, ఏదునూరి శ్రీను, వేముల శివకృష్ణ, విలాసాగరం నరేష్, మిట్టపల్లి కిరణ్, తిరుపతి శ్రీను, కందుల ఓంకార్ , కొల్లా రాంబాబు, నూకల ప్రసాద్, సక్కుబాయి, దేవరాజ్, కారుకొండ బోస్, పాముల వెంకటేశ్వర్లు, నల్లబోలు వెంకటరెడ్డి, వాంకుడోత్ వీరన్న, కోసూరి రామకృష్ణ, బొడ్డు రామకృష్ణ, వజినేపల్లి చక్రవర్తి , కట్టా నాగేశ్వరరావు, మిట్టపల్లి సత్యంబాబు, ఆ దూరి ప్రేమ్, కామినేని శ్రీనివాసరావు, నూకల వాసు, మడుపల్లి కృష్ణ, పారుపల్లి నాగం, దొడ్డపునేని రామారావు, పనితి శాంతయ్య, మాచర్ల శంకర్, ఆడపు రాము తదితరులు పాల్గొన్నారు



## విజయవంతమైన బడిబాట కార్యక్రమం..

***- ప్రభుత్వ బాలికల పాఠశాలలో 212 మంది నూతన విద్యార్థులు..***



**పాల్వంచ ,భద్రాద్రి న్యూస్ సెప్టెంబర్ 02:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికున్నత పాఠశాలల మే నెల నుండి ఆగస్టు వరకు జరిగిన బడిబాట కార్యక్రమంలో భాగంగా అడ్మిషన్లను పూర్తిస్థాయిలో చేర్చుకున్నారు. గత సంవత్సరం 533 మంది ఉండగా ప్రతి సంవత్సరం 10 శాతం విద్యార్థులను పెంచాలని సంకల్పంతో ప్రభుత్వం చేపట్టిన బడిబాట కార్యక్రమంలో భాగంగా ఈ సంవత్సరం పూర్తి స్థాయిలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సహాయ సహకారాలతో 212 మంది నూతన విద్యార్థులను పాఠశాలలో చేర్చుకున్నారు. తరగతి గదులు, మౌలిక సదుపాయాలు ,ఉపాధ్యాయులను దృష్టిలో ఉంచుకొని ఈ సంవత్సరం అడ్మిషన్స్ క్లోజ్ చేస్తున్నట్లు హెచ్ ఎం రమాదేవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు కోసం ఎల్లప్పుడూ ఉపాధ్యాయులు పాటుపడుతూ మంచి బోధనలు చేస్తూ జిల్లాకి మంచి పేరు తెచ్చే విధంగా కృషి చేస్తున్నారని. ప్రభుత్వం ఇచ్చిన టార్గెట్లను పూర్తి చేసి విద్యార్థులను పాఠశాలలో అధికంగా చేర్చుకోవడం జరిగిందన్నారు. ఇంకా చాలామంది విద్యార్థులు అడ్మిషన్ల కోసం వస్తున్నారని కానీ రూమ్స్ సరిపోక, సిబ్బంది కొరత కారణంగా అడ్మిషన్లు క్లోజ్ చేయడం జరిగింది అన్నారు. ఒక్కో తరగతిని మూడు సెక్షన్లుగా విభజించి కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యశోద, రాధాకృష్ణ, స్రవంతి, లక్ష్మి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# వైరాలో ఘనంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**- ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జనసేన పార్టీని బలోపేతం చేయాలి- గడల శ్రీనివాసరావు**



వైరా, ఆగస్టు 2,(భద్రాద్రి న్యూస్) : వైరా నియోజకవర్గ పట్టణ మున్సిపాలిటీ కామిశెట్టి కళ్యాణమండపంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం కొణిదెల పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలకు జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి గడల శ్రీనివాసరావు, జిల్లా నాయకులు మిరియాల రామకృష్ణ, బండారు రామకృష్ణ, బి రవి, పులి రాజేష్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి గోడల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జనసేన పార్టీ బలోపేతం కోసం, పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సారాధ్యంలో పార్టీని బలోపేతం చేస్తామని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా జనసేన పార్టీ నిరుస్తుందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థులు గెలిపి లక్ష్యంగా పనిచేయాలని, ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ,వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా జనసేన పార్టీ నుంచి తనను ప్రకటించారని ఎమ్మెల్సీగా గెలిపించాలని కోరారు. ఈనెల 13వ తేదీన ఖమ్మంలో జరిగే జనసేన పార్టీ సభను విజయవంతం చేయాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు రాము, వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ కట్టా రామకృష్ణ, జూలూరుపాడు మండల అధ్యక్షుడు ఉసికల రమేష్ , వైరా మండల అధ్యక్షుడు మేడే అనిల్, జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు.. కేక్ కట్ చేసిన జనసేన శ్రేణులు

**- సింగరేణి మండలంలో ఘనంగా వేడుకలు.. నాయకులు, కార్యకర్తల సందడి**



**కారేపల్లి, సెప్టెంబర్ 2 (భద్రాద్రి న్యూస్ రాములు ):** సింగరేణి మండల కేంద్రంలోని కారేపల్లి బస్టాండ్ సెంటర్‌లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పవన్ కళ్యాణ్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవిస్తూ ప్రజలకు మరింత సేవలందించాలని ఆకాంక్షించారు.పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు జనసేన పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులు పేర్కొన్నారు. జన్మదిన వేడుకల సందర్భంగా కారేపల్లి బస్టాండ్ సెంటర్‌లో జనసేన శ్రేణులు, అభిమానుల సందడితో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ధారావత్ కళ్యాణ్, భరోత్ కళ్యాణ్, బదుగుల శ్రీను, మొగిలిచర్ల రాంబాబు (కుమ్మరి), పురం రామరాజు, శ్రీను, పొగాకు సాయి, షేక్ నజీమ్, బొడ్డు నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# శిరీష కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**– హంతకుడిని కఠినంగా శిక్షించాలి.. ప్రగతిశీల మహిళా సంఘం డిమాండ్**



**కారేపల్లి, సెప్టెంబర్ 2(భద్రాద్రి న్యూస్ రాములు ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం చౌటుగూడెం గ్రామానికి చెందిన ఆదివాసీ నర్సింగ్ విద్యార్థిని ఊకే శిరీష కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ) రాష్ట్ర నాయకురాలు భాగ్యక్క డిమాండ్ చేశారు. కారేపల్లి మండల కేంద్రంలోని సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ.. శిరీషపై జరిగిన దాడి, హత్య ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి నిందితుడిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు, మహిళలు చదువు, ఉపాధి కోసం దూర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితుల్లో వారికి భద్రత కల్పించడంలో ప్రభుత్వం విఫలమవుతోందని విమర్శించారు. గ్రామాల్లో మద్యం, గంజాయి, డ్రగ్స్ వంటి వాటిని అరికట్టడంలో ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శిరీష కుటుంబానికి కోటి రూపాయల ఆర్థిక సాయం, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, వ్యవసాయ భూమి అందించాలని కోరారు. మహిళలు, విద్యార్థుల భద్రతకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంతక్క, కోటక్క, రాధా, సుశీల, బంగారి తదితరులు పాల్గొన్నారు.

# ధరల మంట ఆపాలి.. మోడీ సర్కార్ దిగిరావాలి!

**– కారేపల్లి సెంటర్‌లో మాస్‌లైన్ ఆధ్వర్యంలో నిరసన**




**కారేపల్లి, సెప్టెంబర్ 2(భద్రాద్రి న్యూస్ రాములు):** నిత్యావసర ధరలు ఆకాశాన్నంటుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి టి. ఝాన్సీ మండిపడ్డారు. పార్టీ పిలుపులో భాగంగా కారేపల్లి సెంటర్‌లో మాస్‌లైన్ కార్యకర్తలు ప్రదర్శన నిర్వహించి నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ వంట నూనె, బియ్యం, పప్పులు, కూరగాయలు, వంటగ్యాస్ ధరలు పెరిగి సామాన్యుడి జీవనం భారంగా మారిందన్నారు. ధరలను నియంత్రించడంలో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. కార్పొరేట్ సంస్థల నిల్వలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కారేపల్లి మండలంలో కోతుల బెడదను అరికట్టాలని, పంట నష్టాలను నివారించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్లను పూర్తిచేసిన పేదలకు పెండింగ్‌లో ఉన్న ఫైనల్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గుగులోత్ తేజ నాయక్, గుమ్మడి సందీప్, రాకేష్, అనుసూర్య, సత్తిరెడ్డి, దోమల సీత, శ్రీను, సక్రు, రావుల నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ఆదివాసీ బిడ్డ శిరీషకు న్యాయం చేయాలి

**- బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ**
**- కోటి రూపాయల నష్టపరిహారం, కుటుంబ సభ్యుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి**
**- బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి డిమాండ్**

**కొత్తగూడెం అర్బన్, సెప్టెంబర్ 02 (భద్రాద్రి న్యూస్) :** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడలోని ప్రేమ్ కేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో స్టాఫ్ నర్స్‌గా పనిచేస్తున్న గిరిజన ఆదివాసీ బిడ్డ శిరీషను అత్యాచారం చేసి, అత్యంత దారుణంగా హత్య చేసిన ఘటనను నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సముద్రాల గాయత్రి ఆధ్వర్యంలో బుధవారం భారీ నిరసన ర్యాలీ నిర్వచారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీజేపీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలో గిరిజనుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా ఉన్నత పదవుల్లో ఉన్న నాయకులు శిరీష కుటుంబానికి న్యాయం జరిగేలా ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. గిరిజన శాఖ మంత్రి సీతక్క శిరీష కుటుంబాన్ని ఏ విధంగా ఆదుకుంటారో స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు కూడా ఈ ఘటనపై స్పందించి, బాధిత కుటుంబానికి అండగా నిలవాలని కోరారు. శిరీష కుటుంబానికి వెంటనే రూ. 1 కోటి నష్టపరిహారం అందించాలని, ఆమె తమ్ముడికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గిరిజన ఆదివాసీ బిడ్డ శిరీష కుటుంబానికి న్యాయం జరిగే వరకు భారతీయ జనతా పార్టీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ జాటోత్ వెంకన్న నాయక్, 4వ డివిజన్ కార్పొరేటర్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు చెరుకు భాగ్యలక్ష్మి, ఎస్టీ మోర్చా అధ్యక్షురాలు స్వాతి, మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శులు జిల్లా స్వప్న, అపర్ణ, జిల్లా కార్యవర్గ సభ్యురాలు పద్మ, మహిళా మోర్చా కార్యదర్శి ఆశ, సంధ్య, కొల్లి అనిత, మహిళా మోర్చా




కార్యవర్గ సభ్యురాలు రావుల పద్మ, భోగలక్ష్మి, బీమల్ సునీత, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొనగంటి రాజు, యువ మోర్చా భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి కోల హరీష్, ఎస్టీ మోర్చా జిల్లా కార్యదర్శి బట్టు శివ, యువ మోర్చా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ధరావత్ నరేష్, చుంచుపల్లి మండల ప్రధాన కార్యదర్శులు బుర్ర సతీష్, రతన్లాల్ పాసి, నర్సింగ్ కాలేజీ విద్యార్థులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి:

**- కొండబోయిన నాగేశ్వరరావు**

**కారేపల్లి, సెప్టెంబర్ 2(భద్రాద్రి న్యూస్ రాములు ):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. బుధవారం సింగరేణి మండల సీపీఎం కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శుల సమావేశం పండగ కొండయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని, అయితే వెయ్యి రోజులు పూర్తవుతున్నా అనేక హామీలు పూర్తిస్థాయిలో అమలు కాలేదన్నారు. రెండు లక్షల ఉద్యోగాల భర్తీ, పెన్షన్ల పెంపు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల పెంపు, నిరుద్యోగ భృతి వంటి హామీలను అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన తుది బిల్లులను చెల్లించడంతో పాటు రెండో దశ ఇళ్ల నిర్మాణంపై ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా సింగరేణి మండలానికి నీటిని అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భూభారతి అమలులో పేదల భూములకు రక్షణ కల్పించాలని అన్నారు.అభివృద్ధి పనుల్లో పారదర్శకత పాటించాలని, ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని కొండబోయిన నాగేశ్వరరావు కోరారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు స్థానికంగా నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.
ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఎం ఎల్లప్పుడూ ప్రజల



పక్షాన నిలుస్తుందని, సమస్యల పరిష్కారానికి అవసరమైన పోరాటాలను కొనసాగిస్తామని కొండబోయిన నాగేశ్వరరావు తెలిపారు. సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి కే. నరేంద్ర, డివిజన్ కమిటీ సభ్యులు వజ్జ రామారావు, కే. ఉమావతి, రేగళ్ల మంగయ్య, అజ్మీర శోభన్ బాబు, జి. వెంకన్న, ఎం.డి. ఇస్మాయిల్, శాఖ కార్యదర్శులు కురసం శ్రీను, దార్ల బాబు, ఎజ్జు ఏసురత్నం తదితరులు పాల్గొన్నారు.

# చదువుతో పాటు క్రీడల్లోనూ సత్తా చాటాలి!

**- భిక్య తండా పాఠశాల విద్యార్థులకు యూనిఫాంలు, క్రీడా దుస్తుల పంపిణీ**
**- సేవా దృక్పథంతో విద్యార్థులకు అండగా ఎవర్ గ్రీన్ ప్రాజెక్ట్ రియల్ ఎస్టేట్**

**సింగరేణి, సెప్టెంబర్ 2,( భద్రాద్రి న్యూస్ రాములు ):** విద్యార్థుల్లో విద్యా వికాసంతో పాటు క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు సేవా సంస్థలు, దాతలు ముందుకు రావడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. సింగరేణి మండలం అప్పాయిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని భిక్య తండా ఎంపీపీఎస్ పాఠశాలలో విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న నూతన యూనిఫాంలతో పాటు క్రీడా దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఖమ్మంకు చెందిన ఎవర్ గ్రీన్ ప్రాజెక్ట్ రియల్ ఎస్టేట్ ఆర్థిక సహకారంతో పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులను అందజేశారు. విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడల్లోనూ రాణించేలా ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆర్థిక సహకారం అందించిన పర్సగాని నాగేశ్వరరావు, దావా సత్యనారాయణలకు అప్పాయిగూడెం గ్రామ పంచాయతీ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల విద్యాభివృద్ధి, సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వనజరాణి, ఉపాధ్యాయురాలు శోభారాణిలను కూడా అభినందించారు.విద్యార్థులకు అవసరమైన ప్రోత్సాహం, సహకారం అందిస్తే వారు ఉన్నత లక్ష్యాలను సాధించడంతో పాటు క్రీడా రంగంలో కూడా తమ ప్రతిభను



చాటుకోగలరని కార్యక్రమంలో పాల్గొన్న వారు అన్నారు. పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులను అందించడం ద్వారా వారిలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు దాతలు చేస్తున్న కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అప్పాయిగూడెం సర్పంచ్ దండు ప్రవీణ్, ఎంఈవో జయరాజు, పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు సాల్మన్ రాజ్, ప్రధానోపాధ్యాయురాలు వనజరాణి, ఉపాధ్యాయురాలు శోభారాణి, డాక్టర్ బిందు, గ్రామ పెద్ద బిచ్చ నాయక్, వార్డు సభ్యులు మాలోత్ విజయ, వంకుడోత్ రమేష్, సీసీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజల సంక్షేమం కోసం వైఎస్సార్ చేసిన సేవలు చిరస్మరణీయం

**- కొత్తగూడెంలో డాక్టర్ వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు**
**- టీపీసీసీ సభ్యులు జేబీ శౌరి**

**కొత్తగూడెం అర్బన్, సెప్టెంబర్ 02 (భద్రాద్రి న్యూస్) :** దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా కొత్తగూడెంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. టీపీసీసీ సభ్యులు జేబీ శౌరి ఆధ్వర్యంలో కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సెవెన్ హిల్స్ వద్ద ఉన్న డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జేబీ శౌరి మాట్లాడుతూ... వైఎస్సార్ కేవలం ముఖ్యమంత్రిగా మాత్రమే కాకుండా పేదలు, రైతులు, విద్యార్థులు, మహిళలు, బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన ప్రజానాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా చైర్మన్ ఏలూరు కోటేశ్వరరావు, ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ అల్లాడి నరసింహారావు, జిల్లా కార్యదర్శి మహమ్మద్ గౌస్ మొయినుద్దీన్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు సురేష్ అజ్మీర, 58వ డివిజన్ కార్పొరేటర్ ఎండి దావూద్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు ఆరిఫ్ ఖాన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏలూరు రామదాసు, దుగ్గిరాల సమ్మయ్య, కాగితపు దామోదర్, ఏవీ కోటిరెడ్డి, గొద్దలి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే వెన్నెముక

**- ప్రమాదంలో గాయపడిన కాంగ్రెస్ కార్యకర్త యాకూబ్‌ను పరామర్శించిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగాసీతారాములు**



**కొత్తగూడెం అర్బన్, సెప్టెంబర్ 02 (భద్రాద్రి న్యూస్) :** కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే వెన్నెముక అని టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగాసీతారాములు అన్నారు. ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న కాంగ్రెస్ కార్యకర్త షేక్ యాకూబ్‌ను ఆయన పరామర్శించారు. కొత్తగూడెం నియోజకవర్గం లక్ష్మీదేవిపల్లి మండలం హమాలీ కాలనీకి చెందిన కాంగ్రెస్ కార్యకర్త షేక్ యాకూబ్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలికి తీవ్ర గాయమైంది. దీంతో ఆయన ఖమ్మంలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందారు. ప్రస్తుతం వైద్యుల సూచన మేరకు ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. యాకూబ్ ప్రమాదానికి గురైన విషయం తెలుసుకున్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగాసీతారాములు ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. యాకూబ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోవడంతో పాటు చికిత్సకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పార్టీ తరఫున, వ్యక్తిగతంగా అన్ని విధాలా అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా నాగాసీతారాములు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తల కృషి ఎంతో కీలకమని అన్నారు. కష్టకాలంలో కార్యకర్తలకు పార్టీ నాయకత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యకర్తల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటామని తెలిపారు. ఈ పరామర్శ కార్యక్రమంలో 45వ డివిజన్ కార్పొరేటర్ దంతెబోయిన నరేష్, ఉప సర్పంచ్ ఉబ్బన రాజు, గ్రామ పెద్దలు కడియాల సత్యనారాయణ, కోంపెల్లి వీరన్న, దయ్యాల సమ్మన్న, రావు మధు, ఓబీసీ జిల్లా సెక్రటరీ బొబ్బాల వెంకట్ యాదవ్, బొల్లం ఉదయ్ కుమార్ యాదవ్, యువజన కాంగ్రెస్ నాయకులు వంశీ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలన రాష్ట్రానికి పాపంలా మారింది

**– ఎంపీ వద్దిరాజు రవిచంద్ర**



**కొత్తగూడెం అర్బన్, సెప్టెంబర్ 02 (భద్రాద్రి న్యూస్) :** కాంగ్రెస్ పాలన రాష్ట్రానికి పాపంలా,శాపంగా మరిందని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. కొత్తగూడెం సూపర్ బజార్ సెంటర్‌లో బీఆర్ఎస్ బుధవారం నిరసన ప్రదర్శన చేపట్టింది ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు మాట్లాడుతూ... కాంగ్రెస్, బీజేపీలు ఒక్కటేనన్నారు. అవి రెండు కలిసి పనిజేస్తూ బీఆర్ఎస్ ను అణచివేయాలని కుట్ర చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి, ప్రజలకు కేసీఆర్ పాలనే శ్రీరామరక్ష అన్నారు. అధికారంలోకి రావాలనే కుట్రపూరిత వైఖరితో కాంగ్రెస్ నాయకులు 6 గ్యారంటీ కార్డులు పంచి, 420 హామీలు, రేవంత్ రెడ్డి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై విరుచుకుపడ్డారు. ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి ఇష్టారీతిన హామీలు గుప్పిస్తూ భద్రాచలం సీతారామచంద్ర, యాదాద్రి లక్ష్మీ నరసింహా, వేములవాడ రాజరాజేశ్వర స్వాములతో పాటు కనిపించిన దేవుళ్లు, మసీదు, చర్చీల ఓట్లు వేసి, ప్రజలకు మాయ మాటలు చెప్పి ఓట్లు వేయించుకున్నారని ఆయన చెప్పారు. రైతన్నలకు రూ. 2 లక్షల చొప్పున రూ. 49 వేల కోట్లు రుణమాఫీ చేస్తామన్న కాంగ్రెస్ నాయకులు చివరకు చేసినది రూ. 18 వేల కోట్లు మాత్రమేనన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు రైతుబంధు పథకాన్ని ప్రవేశపెట్టి ఎకరాకు రూ. 10 వేల చొప్పున పంట పెట్టుబడి అందజేసి వ్యవసాయ రంగాన్ని గొప్పగా తీర్చిదిద్దారని కొనియాడారు. ఈ విషయాన్ని తాను పార్లమెంటులో వివరించి ఆదర్శవంతమైన ఈ పథకాన్ని దేశవ్యాప్తంగా అమలు చేయాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని తెలిపారు. రైతు భరోసా పేరిట ఎకరాకు రూ. 15 వేల చొప్పున ఇస్తామని హామీనిచ్చి అధికారంలోకి వచ్చాక మాట మార్చారని సక్రమంగా ఇవ్వడంలేదని విమర్శించారు. ఈ ప్రభుత్వం రైతు బీమా ఎగ్గొట్టిందని, కౌలు రైతుల సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదని, సాగునీళ్లు లేవు, వరద నీళ్లను కిందకు వదిలిపెడుతూ రేవంత్ రెడ్డి తన గురుదక్షిణ చెల్లించుకుంటున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేదని, ప్రజలందరూ తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. ఉద్యోగులకు పీఆర్సీ లేదు, 6 డీఏలు లేవు, ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు జారీకాక నిరుద్యోగ యువత, ఫీజుల బకాయిలు అందక విద్యార్థులు, ఇస్తామన్న సాయం అందక ఆటో డ్రైవర్లు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను అమలు చేయకపోవడంతో మహిళలు పాలకులపై మండిపడుతున్నారన్నారు.